ప్రజావాణి
ఎప్పటి వార్తలు
అప్పుడే...
7 PM
మన సమగ్ర
RNI NO:TGTEL/25/A5443
# ప్రజావాణి
తెలుగు డైలీ
శుక్రవారం 23 అక్టోబర్ 2026
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
https://epaper.prajavaani.net



## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి
# 40 ఏళ్లు..

- రూబీ జూబ్లీ వేడుకలకు ఉపరాష్ట్రపతి, గవర్నర్, చంద్రబాబు
- దేశంలోనే తొలి ఆరోగ్య విశ్వవిద్యాలయంగా గుర్తింపు పొందిన ఎన్టీఆర్ వర్సిటీ
- 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రూబీ జూబ్లీ వేడుకల నిర్వహణ
- అక్టోబర్ 26న విజయవాడలో జరగనున్న ఉత్సవాలు
- ముఖ్య అతిథులుగా భారత ఉపరాష్ట్రపతి, గవర్నర్, ముఖ్యమంత్రి హాజరు

దేశ వైద్య విద్యారంగంలో ఒక చారిత్రక అధ్యాయాన్ని లిఖించిన డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం 40 ఏళ్ల మైలురాయిని పురస్కరించుకుని రూబీ జూబ్లీ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ ప్రతిష్ఠాత్మక ఉత్సవాలకు భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ వివరాలను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ శుక్రవారం విజయవాడలో మీడియాకు వెల్లడించారు. దేశంలోనే మొట్టమొదటి ఆరోగ్య విశ్వవిద్యాలయంగా 1986 నవంబర్ 1న ఏర్పాటైన ఈ సంస్థ, 2026 నవంబర్ 1 నాటికి 40 వసంతాలు పూర్తి చేసుకోనుందని ఆయన తెలిపారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని, అక్టోబర్ 26వ తేదీ సోమవారం విజయవాడలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కళావేదికలో రూబీ జూబ్లీ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు వివరించారు. గత నాలుగు దశాబ్దాలుగా లక్షలాది మంది వైద్యులను, ఆరోగ్య నిపుణులను దేశానికి అందించిన ఘనత ఈ విశ్వవిద్యాలయానికి దక్కుతుందని వీసీ చంద్రశేఖర్ కొనియాడారు. ఈ చారిత్రక వేడుకలకు దేశంలోని ప్రముఖ వైద్యులు, పూర్వ విద్యార్థులు, ఇతర ప్రముఖులు హాజరుకానున్నారని, అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# 430 పరుగుల లక్ష్య ఛేదన..

- శ్రీలంక నమ్మకమే గెలిపించిందంటూ అజారుద్దీన్ ప్రశంసలు
- ఇంగ్లండ్‌పై వన్డేలో శ్రీలంక చారిత్రక విజయం
- 430 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించిన లంక జట్టు
- శ్రీలంక ఆటగాళ్ల విశ్వాసాన్ని ప్రశంసించిన అజారుద్దీన్
- వన్డే క్రికెట్ చరిత్రలో ఇది రెండో అతిపెద్ద ఛేదన
- హ్యారీ బ్రూక్ రికార్డు డబుల్ సెంచరీ వృథా



హైదరాబాద్

ఇంగ్లాండ్‌పై శ్రీలంక 430 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంపై తెలంగాణ మంత్రి, టీమిండియా మాజీ కెప్టెన్ అజారుద్దీన్ స్పందించారు. శ్రీలంక జట్టుపై ప్రశంసలు కురిపించారు. "భారీ లక్ష్యాన్ని ఛేదించగలమన్న నమ్మకాన్ని శ్రీలంక ఆటగాళ్లు చివరి వరకు కోల్పోలేదు. అందుకే గెలిచారు. ఒకప్పుడు 400 పైగా పరుగులు ఛేదించడం అసాధ్యం అనిపించేది. కానీ ఆధునిక క్రికెట్‌లో అది సాధ్యమవుతోంది. శ్రీలంక ఆటగాళ్లు అసాధారణంగా ఆడారు" అని కొనియాడారు. హ్యారీ బ్రూక్ డబుల్ సెంచరీని కూడా అభినందించిన అజరుద్దీన్, ఇలాంటి హోరాహోరీ మ్యాచ్‌లు వన్డే ఫార్మాట్‌కు మేలు చేస్తాయని అభిప్రాయపడ్డారు. అయితే, ఆటగాళ్ల నైపుణ్యాలను సంపూర్ణంగా పరీక్షించే టెస్ట్ క్రికెట్టే అసలైన క్రికెట్ అని తన అభిప్రాయాన్ని పునరుద్ఘాటించారు. ఇది గొప్ప మ్యాచ్, అభిమానులను బాగా అలరించిందని అన్నారు. ఇది క్రికెట్‌కు మంచిదే అన్నారు. వన్డే క్రికెట్‌లో ఓ అద్భుతం ఆవిష్కృతమైన విషయం తెలిసిందే. ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో శ్రీలంక జట్టు 430 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి సంచలన విజయం సాధించింది. పాకిస్థాన్‌లోని రావల్పిండి వేదికగా జరిగిన - మిగతా3లో



## రాష్ట్రాభివృద్ధికి జగనే అడ్డంకి

- ప్రభుత్వ విప్ బొండా ఉమ
- స్థానిక ఎన్నికలను ఆపేందుకు వైసీపీ 59 కేసులు వేసిందని ఆరోపణ
- 2021లో దౌర్జన్యాలతో 24% ఏకగ్రీవాలు చేసుకున్నారని వ్యాఖ్య
- కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తోందని స్పష్టీకరణ
- 2024లోనే వైసీపీ పతనం మొదలైందని, స్థానిక ఎన్నికలతో భూస్థాపితం ఖాయమని జోస్యం

## మహారాష్ట్రతో చర్చలకు
# సిద్ధం కండి

- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం
- తుమ్మిడిహట్టి బ్యారేజీపై మహారాష్ట్రతో చర్చలకు సిద్ధం కావాలని ఆదేశం
- బ్యారేజీ ఎత్తు, ముంపు ప్రభావంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచన
- అక్టోబర్ 23 తర్వాత మహారాష్ట్ర సీఎంతో చర్చలు జరపనున్నట్టు వెల్లడి
- దిండి, అచ్చంపేట ఎత్తిపోతల పథకాల పనులను వేగవంతం చేయాలని ఆదేశాలు



హైదరాబాద్

రాష్ట్రంలోని కీలక సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. తుమ్మిడిహట్టి బ్యారేజీ నిర్మాణంపై మహారాష్ట్ర ప్రభుత్వంతో నిర్వహించనున్న చర్చలకు సర్వసన్నద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. రైతుల ప్రయోజనాలే పరమావధిగా ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ప్రధానంగా తుమ్మిడిహట్టి, దిండి, అచ్చంపేట ఎత్తిపోతల పథకాలపై చర్చించారు. తుమ్మిడిహట్టి బ్యారేజీని 152 మీటర్ల ఎత్తులో నిర్మిస్తే ఎల్లంపల్లి వరకు నీటిని తరలించే అవకాశం ఉంటుందని, అయితే దీనివల్ల సుమారు 2,300 ఎకరాల మేర ముంపునకు గురవుతుందని అధికారులు - మిగతా3లో

## మూడు దశల్లో లక్ష ఫ్లాట్ల నిర్మాణం
# చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం

- ఇందిరమ్మ టవర్ల నిర్మాణంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ఆదేశాలు
- హైదరాబాద్‌లో ఇందిరమ్మ టవర్ల కోసం యుద్ధప్రాతిపదికన భూములు గుర్తించాలని ఆదేశం
- ఈ నెలాఖరులోగా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని మంత్రి పొంగులేటి సూచన
- లాటరీ ప్రక్రియను యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేసి పారదర్శకత పాటించాలని స్పష్టం



మన సమగ్ర ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
శుక్రవారం 23 అక్టోబర్ 2026

## గోరంట్ల మండల కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థి నామినేషన్.



**గోరంట్ల :** గోరంట్ల మండల కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థిగా పెనుగొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ సర్పంచ్ పాలసముద్రం నరసింహులు భార్య సునీత శుక్రవారం తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో రిటర్నింగ్ అధికారికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నరసింహులు తో పాటు ఆమె తన నామినేషన్ పాత్రలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు

## 14 మంది తెదేపా ఎంపీటీసీ అభ్యర్థులు

### -- ఎన్టీఆర్ సర్కిల్ నుండి ఎంపీడీఓ కార్యాలయం ర్యాలీ



**సోమందేపల్లి :** కూటమికి చెందిన14 ఎంపీటీసీ గ్రామాల టీడీపీ శ్రేణులు శుక్రవారం హాజరై నామినేషన్లు దాఖలు వేశారు. ఎంపీడీవో కార్యాలయంలో 14 మంది ఎంపీటీసీలు నామినేషన్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప్పర సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, రాష్ట్ర బోయవాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డీవీ ఆంజనేయులు,కన్వీనర్ వెంకటేశులు, చల్లాపల్లి రామకృష్ణ, సంజీవరెడ్డి, శరత్ చంద్ర, ఎంపీపీ అభ్యర్థి నీరుగంటి చంద్రశేఖర్, సీసీ హరి, బీజేపీ యువ నాయకులు ఎస్ ఆర్ పార్థసారథిరెడ్డి, జనసేన కన్వీనర్ జబీవుల్లా, కూటమి నాయకులు, మహిళా నాయకురాళ్లు, అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గోరంట్ల మండల...

## జనసేన జడ్పీటీసి అభ్యర్థి నామినేషన్.



**గోరంట్ల :** గోరంట్ల మండలం కూటమి జడ్పీటీసీ అభ్యర్థిగా జనసేన నాయకడు అనిల్ యాదవ్ భార్య సునేత్ర జిల్లా కేంద్రంలోని రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాకా చేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా, జిల్లా పరిషత్ కార్యాలయంలో (కొత్తచెరువు) నందు కూటమి అభ్యర్థి గా నామినేషన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ యాదవ్, పార్టీ జిల్లా కార్యదర్శి సురేష్, జిల్లా నాయకులు పాగు తోట వెంకటేష్, చిలమత్తూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాధరణే మా అభ్యర్థుల గెలుపు రహస్యం..!!

-మొదటిపేజీ తరువాయి

మంత్రి వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు సమన్వయంతో ముందుకు సాగాలని, ప్రజలతో మమేకమై పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## ఈవీఎంలపై నిరంతరం నిఘా..!!

**ధర్మవరం,** జిల్లాకు కేటాయించిన ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24/7 పటిష్టమైన భద్రత, నిరంతర నిఘా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు.కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న నెలవారీ తనిఖీల్లో భాగంగా, శుక్రవారం ధర్మవరం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోదామును రాజకీయ పార్టీల



ప్రతినిధులతో కలిసి కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా గోదాము వద్ద అమలు చేస్తున్న భద్రతా చర్యలు, సీసీ కెమెరాల పనితీరు, రక్షణ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గోదాము భద్రత, నిర్వహణకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరిన పలు వివరాలపై, వారి అడిగిన సందేహాలకు కలెక్టర్ స్పష్టమైన సమాధానాలు ఇచ్చి నివృత్తి చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీఓ రాంభూపాల్ రెడ్డి,ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య,ధర్మవరం తహశీల్దార్ దేవరాజు,రెవెన్యూ సిబ్బంది మరియు వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు

## 430 పరుగుల లక్ష్య ఛేదన..

-మొదటిపేజీ తరువాయి

ఈ మ్యాచ్‌లో చివరి ఓవర్ వరకు పోరాడిన శ్రీలంక, ఒక బంతి మిగిలి ఉండగానే గెలుపును అందుకుంది. వన్డే క్రికెట్ చరిత్రలోనే ఇది రెండో అతిపెద్ద విజయవంతమైన ఛేదనగా రికార్డు సృష్టించింది. 2006లో ఆస్ట్రేలియాపై దక్షిణాఫ్రికా 438 పరుగులు ఛేదించిన తర్వాత ఇదే అత్యధికం. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్, హ్యారీ బ్రూక్ (202) రికార్డు డబుల్ సెంచరీతో విరుచుకుపడటంతో నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 429 పరుగుల భారీ స్కోరు చేసింది. కేవలం 114 బంతుల్లోనే డబుల్ సెంచరీ పూర్తి చేసిన బ్రూక్, వన్డేల్లో ఇంగ్లండ్ తరఫున ఈ ఘనత సాధించిన తొలి ఆటగాడిగా, అలాగే ఫాస్టెస్ట్ డబుల్ సెంచరీ వీరుడిగా చరిత్రకెక్కాడు. అతనికి జో రూట్ (69), విల్ జాక్స్ (66లి) చక్కటి సహకారం అందించారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దిగిన శ్రీలంక, 24 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో పవన్ రత్నాయకే (130) సెంచరీతో జట్టును ఆదుకున్నాడు. అవిష్క ఫెర్నాండో (97), దసున్ శనక (97) తృటిలో సెంచరీలు చేజార్చుకున్నా, అద్భుతమైన ఇన్నింగ్స్‌లతో గెలుపు ఆశలు రేపారు. చివర్లో జనిత్ లియనాగే (61 నాటౌట్) అజేయంగా నిలిచి జట్టుకు చారిత్రక విజయాన్ని అందించాడు.

## రాష్ట్రాభివృద్ధికి జగనే అడ్డంకి



రాష్ట్ర అభివృద్ధిని, స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను అడ్డుకోవడమే వైసీపీ అధినేత జగన్ ఏకైక అజెండా అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ధ్వజమెత్తారు. ఓటమి భయంతోనే జగన్ 'క్రిమినల్ లిటిగెంట్'గా మారి, న్యాయస్థానాలను అడ్డుపెట్టుకుని ఎన్నికలను నిలిపివేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలను ఆపేందుకు వైసీపీ 59 కేసులు వేసిందని ఆరోపించారు. శుక్రవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థలకు 16వ ఆర్థిక సంఘం నుంచి అందాల్సిన సుమారు రూ. 12,500 కోట్ల నిధులను రాకుండా చేయడమే జగన్ కుట్ర అని బొండా ఉమ మండిపడ్డారు. "నేడు ఎన్నికలు జరిగితే వైసీపీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయం. అందుకే నామినేషన్ల ప్రక్రియ మొదలైన నాటి నుంచే దౌర్జన్యాలకు తెరలేపారు. పుంగనూరు, తిరుపతి, నగరి, రాయచోటి వంటి ప్రాంతాల్లో వాహనాలను తగలబెట్టడం, రాళ్లు, కర్రలతో దాడులు చేయడం వంటి అరాచకాలకు పాల్పడ్డారు. దీనికి సంబంధించిన వీడియో ఆధారాలు కూడా స్పష్టంగా ఉన్నాయి" అని ఆయన పేర్కొన్నారు. 2021 స్థానిక ఎన్నికల్లో వైసీపీ బెదిరింపులు, కిడ్నాపులు, హత్యాయత్నాలతో 24 శాతం స్థానాలను బలవంతంగా ఏకగ్రీవం చేసుకుందని బొండా ఉమ గుర్తుచేశారు. "పుంగనూరులో 85 స్థానాలకు గానూ 84, మాచర్లలో 77 స్థానాలకు గానూ 74 స్థానాలను ఏకగ్రీవం చేసుకున్న నీచ చరిత్ర జగన్‌ది. 2014లో చంద్రబాబు హయాంలో కేవలం 1 శాతం మాత్రమే ఏకగ్రీవమయ్యాయి. దొంగే దొంగ అన్నట్లుగా, తను చేసిన అరాచకాలను ఇతరులపై నెట్టే ప్రయత్నం జగన్ చేస్తున్నారు" అని విమర్శించారు. సొంత బాబాయిని హత్య చేయించి, 'నారాసుర రక్తచరిత్ర' పేరిట దుష్ప్రచారం చేసిన వ్యక్తి జగన్ అని, గతంలో ఇచ్చిన హామీల్లో 85 శాతం అమలు చేయకుండా ఇప్పుడు అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ 27 నెలల్లో రూ. 1,60,000 కోట్లను సంక్షేమానికి ఖర్చు చేస్తూ, ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటోందని అన్నారు. స్థానిక ఎన్నికల్లో పరాజయం తప్పదనే భయంతోనే జగన్ అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని, 2024లోనే వైసీపీ పతనం ప్రారంభమైందని, స్థానిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగితే ఆ పార్టీ భూస్థాపితం కావడం ఖాయమని బొండా ఉమ జోస్యం చెప్పారు.

## మూడు దశల్లో లక్ష ఫ్లాట్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో ప్రతిపాదించిన ఇందిరమ్మ టవర్ల నిర్మాణం కోసం యుద్ధప్రాతిపదికన భూములను గుర్తించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాల కలెక్టర్లతో కలిసి 'క్యూర్' ఇందిరమ్మ టవర్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకాల పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, క్యూర్ పరిధిలో మూడు దశల్లో మొత్తం లక్ష ఇందిరమ్మ ఫ్లాట్లను నిర్మించనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం కొనసాగుతున్న మొదటి దశతో పాటు, రెండు, మూడవ దశలకు అవసరమైన భూములను త్వరితగతిన సేకరించాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఈ నెలాఖరు నాటికి అత్యంత పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపిక కోసం నిర్వహించే లాటరీ ప్రక్రియను యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. నగరంలోని పేదలకు వారి నివాస ప్రాంతాలకు, ఉపాధి మార్గాలకు సమీపంలోనే గృహ వసతి కల్పించాలనేదే ఇందిరమ్మ టవర్ల ప్రధాన ఉద్దేశమని మంత్రి వివరించారు. పేదలను నగర శివార్లకు తరలించకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం కింద లబ్ధి పొందే వారికి ఫ్లాట్‌పై పూర్తి యాజమాన్య హక్కులతో పాటు, అవిభాజ్య భూమి వాటాను ఎటువంటి రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్ల నిర్మాణానికి శంకుస్థాపనలు జరిగాయని, కొన్ని ప్రాంతాల్లో టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయిందని మంత్రి గుర్తుచేశారు. లబ్ధిదారుల అర్హతలను నిశితంగా పరిశీలించిన తర్వాత బహిరంగ డ్రాల ద్వారా ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే లక్షలాది ఇళ్లను మంజూరు చేసిన ఇందిరమ్మ పథకంలో భాగంగా, పట్టణ ప్రాంత గృహ నిర్మాణానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. భూముల గుర్తింపుతో పాటు ఇతర అనుబంధ ప్రక్రియలను వేగవంతం చేసి, ప్రాజెక్టుల నిర్మాణ వేగాన్ని కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.

## మహారాష్ట్రతో చర్చలకు సిద్ధం కండి

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రికి వివరించారు. అదే 150 మీటర్ల ఎత్తులో నిర్మిస్తే ముంపు వెయ్యి ఎకరాల లోపే మాత్రమే ఉంటుందని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం, మహారాష్ట్రలో ముంపు ప్రభావాన్ని అంచనా వేస్తూనే, తెలంగాణకు గరిష్ఠంగా నీటి లభ్యత ఉండేలా బ్యారేజీ డిజైన్‌ను రూపొందించాలని సూచించారు. అక్టోబర్ 23 తర్వాత చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి సంకేతాలిచ్చారని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఇటీవల కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలో రెండు రాష్ట్రాల మధ్య జరిగిన సమావేశ వివరాలతో పాటు, సీడబ్ల్యూసీ కోరే ఎలాంటి సమాచారానికైనా సిద్ధంగా ఉండాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. దిండి ప్రాజెక్టుకు సంబంధించి ఏదుల రిజర్వాయర్ నుంచి 0.5 టీఎంసీలు, అచ్చంపేట ఎత్తిపోతల పథకానికి 0.1 టీఎంసీల నీటిని తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. శ్రీశైలం నుంచి అదనంగా 0.6 టీఎంసీల నీటిని తీసుకునేందుకు, శ్రీశైలం, నార్లాపూర్ నుంచి ఏదుల రిజర్వాయర్‌కు నీటిని మళ్లించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, డి. శ్రీధర్ బాబు, సాగునీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తాడిపత్రి ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియలో చక్రం తిప్పిన పోలీస్ అధికారి

### మొదటి రోజు శాంతం, రెండవ రోజు ప్రశాంతం, మూడవ రోజు సుఖాంతం దిశగా..






**తాడిపత్రి,** రాష్ట్ర రాజకీయ చరిత్రలో తాడిపత్రి నియోజకవర్గానికి ఓ ప్రత్యేక గుర్తింపు ఉంది. తాడిపత్రి పట్టణం మరియు నియోజకవర్గంలో నిత్యం ఏదో ఒక విషయంలో ఘర్షణ వాతావరణం, ఇరు పార్టీల నాయకుల సవాళ్లు, ప్రతి సవాళ్లతో అట్టుడికి పోయేది. మరి ఎలక్షన్ల సమయంలో చెప్పాల్సిన అవసరం లేదు. కానీ ఓ పోలీసు ఉన్నతాధికారి చొరవతో పరిస్థితి మొత్తం భిన్నంగా తయారైంది. ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించడంలో ఆ అధికారి కీలక పాత్ర పోషించారు. ఎలాంటి ఘర్షణలు జరగకుండా ఉండేందుకు పోలీసులు టీడీపీ, వైసీపీ నేతల మధ్య చర్చలు జరిపి ఒక ఒప్పందాన్ని కుదిర్చారు. నామినేషన్ల చివరి రోజైన నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైసీపీ అభ్యర్థులకు, మధ్యాహ్నం 2 గంటల తర్వాత టీడీపీ అభ్యర్థులకు నామినేషన్లు వేసుకునేందుకు సమయాన్ని కేటాయించారు. దీంతో ఉదయం నుంచే వైసీపీ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ నామినేషన్లను అందజేస్తున్నారు. ఇరు పార్టీల నాయకులను సమన్వయం చేసుకొని ఘర్షణలకు తావివ్వకుండా నామినేషన్ల ప్రక్రియను సజావుగా జరిపించడంలో ఆ పోలీస్ అధికారి చూపిన చొరవ అభినందనీయమే అని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

**నామినేషన్ల వివరాలు:**

- మొదటి రోజు: 12 (టీడీపీ 11, ఇండిపెండెంట్ 1)
- రెండవ రోజు: 17 (టీడీపీ 17)
- మూడవ రోజు: ప్రక్రియ కొనసాగుతోంది.

ఈ ప్రశాంత వాతావరణాన్ని గమనించే రాష్ట్ర ఎన్నికల సంఘం తాడిపత్రిని రీ-నామినేషన్ జాబితా నుంచి తొలగించిందని టీడీపీ వర్గాలు హర్షం వేక్తం చేశాయి.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనపై కేసు నమోదు



**సోమందేపల్లి** మండల కేంద్రంలోని చల్లాపల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ అభ్యర్థి నాగరత్నమ్మ భర్త గంగాధర్‌తో పాటు మరికొందరు వైఎస్సార్‌సీపీకి చెందిన వ్యక్తులు 22.10.2026న ఉదయం సుమారు 11:30 గంటలకు సోమందేపల్లి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల సమీపంలో అనుమతులు లేకుండా మోటార్ సైకిళ్ల ర్యాలీ నిర్వహించి, ఎన్నికల ప్రవర్తనానియమావళిని ఉల్లంఘించినట్లు ఫిర్యాదు అందింది. ఈ ఘటనపై ఎన్నికల ప్రవర్తనా నియమావళి పర్యవేక్షణ బృందం సమర్పించిన నివేదిక ఆధారంగా సోమందేపల్లి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 87/2026గా కేసు నమోదు చేసి, సంబంధిత క్రిమినల్ చట్టాల కింద దర్యాప్తు చేపట్టారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి. అనుమతులు లేకుండా ర్యాలీలు నిర్వహించడం, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించడం వంటి చర్యలకు పాల్పడవద్దని ప్రజలకు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలకు హెచ్చరించడమైనది. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి, తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పెనుకొండ డిఎస్పీ శివప్రసాద్ హెచ్చరించారు.

## తిప్పేపల్లి తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా జిలా జిర్ల శ్రీనివాసరెడ్డి

**ఓబులదేవరచెరువు** ఓడి చేరువు మండలం తిప్పేపల్లి ఎంపీటీసీ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరపున జిలా జిర్ల శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం నామినేషన్ వేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి విచ్చేసిన ఆయన నామినేషన్ పత్రాలను ఆర్వో రాజేంద్రనాథ్ రెడ్డికి సమర్పించారు. తెలుగుదేశం పార్టీలో గతం నుంచి ఉంటూ పార్టీ అభివృద్ధికి వాటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని సేవ చేశారు. అంతేగాక ఓడి చెరువు ప్రాంతంలో తనదైన శైలిలో టిడిపి నాయకులు, కార్యకర్తలకు



దగ్గరగా ఉంటూ మంచి పేరు సాధించారు.అలాగే పార్టీ కార్యక్రమాలు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లారు.పలు సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో అభిమానం పొందారు. పార్టీకి శ్రీనివాసరెడ్డి చేసిన సేవలు గుర్తించి అధిష్టానం ఎంపిటిసి గా పోటీ చేసేందుకు అవకాశం కల్పించింది. తిప్పేపల్లి ఎంపీటీసీ స్థానాన్ని ప్రజలు గెలిపించి ఆశీర్వదిస్తారనే ధీమాను వ్యక్తం చేశారు. ఉంట్ల మహేశ్వరా రెడ్డి, డీలర్ సతీష్ రెడ్డి,గంటా శ్రీనివాసులు,కంచి సురేష్,కొత్త సుధాకర్ రెడ్డి,డాబా రామ్ శెట్టి, మిరియాల చంద్ర,పట్టా భాస్కర్,చంద్రశేఖర్ రెడ్డి తదితరులు అభ్యర్థి వెంట ఉన్నారు.

## వైసీపీ జడ్పిటిసి అభ్యర్థిగా ఆరిఫా నామినేషన్ దాఖలు.

**గోరంట్ల** గోరంట్ల మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థిగా పులేరు కు చెందిన మాజీ మంత్రి అధికారి పులేరు భాష భార్య అరిఫా జిల్లా కేంద్రంలో రిటర్నింగ్ అధికారి వద్ద తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సురేష్ రెడ్డి...సురేష్ రెడ్డి. ప్రసాద్,లక్ష్మీనారాయణ రెడ్డి రామచంద్రారెడ్డి,మిలటరీ బాష , కాలందర్ సబ్, రఫీ,సురేంద్ర రెడ్డి,రాజేష్, శివప్రసాద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

